మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 235
పేజీలు : 3

శనివారం 28.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021 అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం, జర్నలిస్టులుగా గుర్తింపు కోసం, ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం

సమిష్టిగా చర్చించి కార్యక్రమం రూపొందిద్దాం

ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365

## పెట్రోల్, డీజిల్‌పై

# ఎక్సైజ్ సుంకం.. తగ్గించిన కేంద్రం







### రూ.13గా ఉన్న ఛార్జీలను రూ.3గా , రూ.10 ఉంటేసున్నాకు

- ప్రచారంలోనే తప్ప వాస్తవంలో లేదని కాంగ్రెస్ ఎద్దేవా

**టీ మీడియా, మార్చి 27, ఢిల్లీ బ్యూరో** : పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెరుగుతున్న ఇంధన ధరల పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లీటరు పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని 13 రూపాయల నుంచి 3 రూపాయలకి తగ్గించింది. లీటరు డీజిల్‌పై 10 రూపాయలుగా ఉన్న సుంకాన్ని సున్నాకు తగ్గించింది. ఈ తగ్గింపు తక్షణమే అమలులోకి వస్తుందని కేంద్రం తెలిపింది.కేంద్రం ప్రకటించిన ఎక్సైజ్ సుంకం కోతలతో డీలర్లకు, వినియోగదారులకు ఇంధన ధరలలో ఎలాంటి మార్పు ఉండదని ఆరోపించింది. రిలీఫ్ అనేది కేవలం ప్రచారంలోనే తప్ప వాస్తవంలో లేదని ఎద్దేవా చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మీడియా, ప్రచార విభాగం అధిపతి పవన్ ఖేడా ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

ఫిబ్రవరి 28న ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి అంతర్జాతీయ చమురు ధరలు దాదాపు 50 శాతం పెరిగాయి. ప్రపంచ ముడిచమురు సరఫరాలో దాదాపు 20 నుంచి 25 శాతం వాటా కలిగిన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ముడిచమురు ధరలు ఒక్కసారిగా పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర బ్యారెల్ కు 100 డాలర్ల మార్కును దాటింది. అయినప్పటికీ, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్?పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ రిటైల్ ధరలను పెంచకుండా స్థిరంగా ఉంచాయి. దీనివల్ల ఆయా సంస్థలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గిస్తూ కేంద్రం ఈ ప్రకటన చేసింది. ఈ నిర్ణయంతో రిటైల్ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గే అవకాశం లేకపోయినా ఇంధన ధరల భారాన్ని చమురు కంపెనీలు ప్రజల పైకి బదిలీ చేయకుండా ఉపకరించనుంది.

#### ఏవియేషన్ టర్బైన్ ఇంధనంకు మినహాయింపు

డీజిల్ ఎగుమతులపై 'విండ్‌ఫాల్ ట్యాక్స్'ను లీటరుకు రూ. 21.5 గా నిర్ణయించింది. ఇదిలా ఉండగా, విమాన ఇంధనం ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌పై ఇటీవల కేంద్రం స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీని తీసుకొచ్చింది. తాజాగా ప్రకటించిన మినహాయింపులతో ఇది లీటరుకు రూ. 29.5కు తగ్గింది.

## కవిత కొత్త పార్టీ

### ఏప్రిల్ 25న ఉదయం 10 గం.కు

### మేడ్చల్ మునీరాబాద్‌లో ప్రకటిస్తామని వెల్లడి



**టీ మీడియా, మార్చి 27, హైదరాబాద్ బ్యూరో** : కొత్త పార్టీ ఏర్పాటు ఆలోచనలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత క్లారిటీ ఇచ్చారు. అందరూ ఊహించిన విధంగానే కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నిజామాబాద్?లో మీడియా సమావేశంలో కొత్త పార్టీ వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు మేడ్చల్? మునీరాబాద్?లోని అధ్వయ కన్వెన్షన్?లో నూతన రాజకీయ పార్టీ స్థాపన ఉంటుందని ప్రకటించారు. తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లు అయినా, ప్రధాన ఆశయాలు నెరవేరలేదని, అందరి కోసం పనిచేసేలా కొత్త పార్టీ అవసరం ఏర్పడిందని, అందుకోసమే పార్టీ ఏర్పాటుకు సిద్ధమైనట్లు ప్రకటించారు. తెలంగాణ జాగృతి ద్వారా అనేక పోరాటాలు చేశామని, వాటిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజల కష్టాలు తీర్చేందుకు కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు కవిత తెలిపారు.రాజకీయపార్టీ రావాలని బలంగా విశ్వసిస్తున్నాం : తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రావాలని బలంగా విశ్వసిస్తున్నామని కవిత పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాలు మార్చాల్సిన బాధ్యత యువకులపై ఉందని అన్నారు. ఆడబిడ్డల బతుకుల్లో మార్పు తీసుకురావాలన్నారు. బలహీన వర్గాలు బిడ్డలు పార్టీ ఏర్పాటు కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. జాగృతి సంస్థ ద్వారా రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల కోసం ఉద్యమించామన్నారు.కొత్త పార్టీ పేరు ప్రకటనకు సంబంధించి బారీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కవిత ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ పార్టీ ప్రభావం తెలంగాణ రాజకీయాలపై ఎంత ఉంటుందనేది అధికశాతం మందికి వచ్చే ప్రశ్న. తన కొత్త పార్టీ అజెండాపై కసరత్తు జరుగుతోందని, మంచి ముహూర్తం చూసుకుని కొత్త పార్టీ ప్రకటిస్తానని ఆమె కొద్ది రోజుల క్రితం వెల్లడించిన విషయం తెలిసిందే. పార్టీ ప్రారంభించినప్పుడే అజెండాతో పాటు, లక్ష్యాలను ప్రకటిస్తానని, డాడీ, మోడీ, చిన్న మోడీపై తన పోరాటం ఉంటుందని ప్రకటించారు. సామాజిక తెలంగాణ ధ్యేయంతో సర్వోదయ తెలంగాణ దిశగా ముందుకెళ్తామని, గాంధీజీ సర్వోదయ సిద్ధాంతాన్ని లోతుగా అధ్యయనం చేస్తున్నామని కవిత గతంలో తెలిపారు.యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ పురుషులు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పెట్టే పార్టీ ఎలా ఉంటుందో మీరే చూస్తారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు పార్టీ ప్రారంభ కార్యక్రమానికి తరలిరావాలి. రాష్ట్రం ఏర్పడి పన్నెండేళ్లయినా ప్రధాన ఆశయాలు నెరవేరలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు వంటి ఆశయాలు నెరవేరలేదు. ప్రజల అందరి కోసం పనిచేసేలా నూతన పార్టీ ఉండాలి. ఏప్రిల్ 25న ఉదయం 10 గం.కు కు మేడ్చల్? మునీరాబాద్?లోని అధ్వయ కన్వెన్షన్?లో నూతన రాజకీయ పార్టీ స్థాపన కార్యక్రమం ఉంటుంది. శ్రీరామనవమి శుభ దినం అందువల్ల ఇవాళ ప్రకటన చేస్తున్నా"- కవిత, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

### కొత్త రాజకీయ పార్టీ అంశంపై త్వరగా నిర్ణయం తీసుకోండి

ప్రజాప్రాతినిధ్యచట్టం-1951లోని సెక్షన్?29ఎ ప్రకారం రాజకీయ పార్టీ నమోదుకు సంబంధించి తాను చేసుకున్న దరఖాస్తును ఈసీ(కేంద్ర ఎన్నికల సంఘం) వేగంగా పరిశీలించి నిర్ణయించి తగు ఆదేశాలను జారీ చేయాలని కోరుతూ కొద్ది రోజుల క్రితం కవిత దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే పార్టీ రిజిస్ట్రేషన్? చేసేందుకు దరఖాస్తులో చాలా లోపాలు ఉన్నాయంటూ కవితకు ఫిబ్రవరి 23నే సమాచారం పంపినట్లు ఈసీ తరపు న్యాయవాది ఫిబ్రవరి 27వ తేదీన దిల్లీ హైకోర్టులో పేర్కొన్నారు.
కవిత కొత్తపార్టీ అంశానికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకోవాలని కొద్ది రోజుల క్రితం ఈసీకి దిల్లీ హైకోర్టు సూచించింది. కవిత దరఖాస్తులో లోపాలున్నట్లుగా గతంలో న్యాయస్థానానికి చెప్పగా, ఆ లోపాలన్నింటిని సరిచేసినట్లుగా కవిత తరపు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. సాంకేతిక తప్పులను సరిచేసి ఎన్నికల సంఘానికి మళ్లీ పంపించామని హైకోర్టుకు తెలిపారు. దీంతో కవిత కొత్తపార్టీ దరఖాస్తుపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటామని ఈసీ చెప్పడంతో దిల్లీ హైకోర్టు విచారణను ముగించింది.

## విరాళాల్లో మళ్లీ...

# బీజేపీదే టాప్ ప్లేస్




- పార్టీలన్నింటికి వచ్చిన మొత్తం కంటే 10రెట్లు అధికం
- జాతీయ పార్టీల విరాళాలు 161 శాతం మేర పెరుగుదల
- అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్

**టీ మీడియా, మార్చి 27, ఢిల్లీ బ్యూరో** : భారత్‌లో అత్యధిక విరాళాలు అందుకున్న జాతీయ పార్టీగా అధికార బీజేపీ మరోసారి నిలిచింది. దేశంలోని జాతీయ పార్టీలు 2024-25 ఆర్థిక సంవత్సరంలో అందుకున్న విరాళాలతో 'అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ఒక నివేదికను విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25లో జాతీయ పార్టీలకు వచ్చిన విరాళాలు 161 శాతం మేర భారీగా పెరిగాయని పేర్కొంది. అయితే, ఇందులో అధికార దీజీపీ వాటానే అత్యధికంగా ఉందని వెల్లడించింది. ఇతర జాతీయ పార్టీలన్నింటికీ కలిపి వచ్చిన మొత్తం విరాళాల కంటే దీజీపీ ఒక్కదానికే పది రెట్ల కంటే ఎక్కువ విరాళాలు లభించాయని ఆ నివేదిక వివరించింది.

మిగతా 3లో..

## అయోధ్యలో వైభవంగా శ్రీరామ నవమి

2లో..

### నాపరాయి పరిశ్రమలపై

# యుద్ధం ప్రభావం

- ఒక్కొక్కటిగా మూతపడుతున్న ఫ్యాక్టరీలు



**టీ మీడియా, మార్చి 27, నంద్యాల** : చినికి చినికి గాలివాన అయినట్లు పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రపంచ దేశాలను ఆందోళనలకు గురిచేస్తోంది. చాపకింద నీరులా వ్యాపిస్తూ అనేక రంగాలపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఇప్పుడు ఆ యుద్ధ జ్వాలలు నంద్యాల జిల్లానూ తాకాయి. ముఖ్యంగా నాపరాయి పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. గనులు కూడా నిర్వహించలేని దుస్థితి నెలకొంది. ఫ్యాక్టరీలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. సముద్ర రవాణాకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఫలితంగా విదేశాలకు ఎగుమతి కావాల్సిన నాపరాయి నిల్వలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.500 హెక్టార్లలో సుమారు 500 గనుల్లో నాపరాయి : పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నాపరాయి పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఎగుమతులు స్తంభించడం వల్ల నిల్వలు భారీగా పేరుకుపోతున్నాయి. నంద్యాల జిల్లా బనగానపల్లి, డోన్ నియోజకవర్గాల్లో నాపరాయి నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. ఇక్కడి నుంచే సుమారు 500 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోందని అంచనా. ముఖ్యంగా బేతంచర్ల ప్రాంతం నాపరాయి పరిశ్రమకు పెట్టింది పేరు. దాంతోపాటు కొలిమిగుండ్ల, బనగానపల్లి మండలాల్లో 500 హెక్టార్లలో సుమారు 500 గనుల్లో నాపరాయి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయి. వీటి నుంచి వచ్చే ముడి సరుకును పాలిషింగ్ పరిశ్రమలకు తరలిస్తారు. ఒక్క బేతంచర్ల పట్టణ పరిధిలోనే 500 వరకు పాలిషింగ్ పరిశ్రమలు ఉన్నాయి. అక్కడి నుంచి నిత్యం 100 లారీల్లో 2 వేల టన్నుల నాపరాయి దేశ విదేశాలకు ఎగుమతి అవుతోంది. ఏటా బేతంచర్ల నుంచి మాత్రమే 300 కోట్ల రూపాయల వరకు వ్యాపారం జరుగుతోందని అంచనా. అంటే ఇక్కడ నాపరాయి పరిశ్రమకు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవచ్చు.

500లకు పైగా పాలిషింగ్ యూనిట్లు : నంద్యాల జిల్లాలోని నాపరాయి పరిశ్రమలు బిహార్, ఝార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నాయి. సుమారు 12 వేల కుటుంబాలు ఈ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఒక్కో గనిలో 25 నుంచి 30 మంది కార్మికులు పని చేస్తున్నారు. మొత్తంగా 15 వేల మంది గనుల్లో నాపరాయిని వెలికి తీస్తున్నారు. అక్కడి నుంచి పాలిషింగ్ యూనిట్లకు తరలిస్తారు. సుమారు 500 ట్రాక్టర్లు ద్వారా గనుల నుంచి యూనిట్లకు నాపరాయి చేరుతుంది. ఒక్కో ట్రాక్టర్‌కు 10 మంది కార్మికుల చొప్పున పని చేస్తున్నారు. అంటే దాదాపు 5 వేల మంది కార్మికులు ట్రాక్టర్లపైనే ఆధారపడున్నారు. ఉదాహరణకు బేతంచర్లను తీసుకుంటే అక్కడ 500లకు పైగా పాలిషింగ్ యూనిట్లు ఉన్నాయి. ఒక్కో యూనిట్‌లో 20 మందికి పైగా పనిచేస్తున్నారు. మొత్తంగా 30 వేల మందికి నాపరాయి పరిశ్రమ ఉపాధి కల్పిస్తున్నాయి.నంద్యాలలోని నాపరాయి ఎంతో మన్నికగా ఉంటుందని పేరు. మార్బుల్స్ రావడంతో దేశీయంగా డిమాండ్ కొంతమేర తగ్గినా విదేశాల్లో మాత్రం బాగానే ఆదరణ పొందుతోంది. యూరప్ దేశాలతో పాటు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు ఎగుమతులు కొనసాగుతున్నాయి. కరోనా కారణంగా ఎగుమతులు నిలిచిపోయాయి. ఆ తర్వాత రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా నాపరాయి ఎగుమతులపై ప్రభావం చూపించింది. ఇప్పుడిప్పుడే చక్కబడుతుంది అనుకునేలోపే మధ్యప్రాచ్యంలో జరుగుతున్న ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం సమస్యను మరింత తీవ్రతరం చేసింది. విదేశాలకు పూర్తిగా ఎగుమతులు ఆగిపోయాయి. పరిశ్రమల్లో, పోర్టుల్లో, నౌకల్లో ఇలా ఎక్కడికక్కడే నాపరాయి ఆగిపోయిన పరిస్థితి నెలకొంది.విదేశాలకు నాపరాయి ఎగుమతి : బేతంచర్ల, కొలిమిగుండ్ల, రామాపురం తదితర ప్రాంతాల నుంచి 100కు పైగా పాలిషింగ్ యూనిట్ల నుంచి విదేశాలకు నాపరాయి ఎగుమతి అవుతోంది. ఇందుకోసం ఎంతో నైపుణ్యం కలిగిన కార్మికులు పనిచేస్తున్నారు. ఎగుమతుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అత్యాధునిక పాలిషింగ్ యంత్రాలు వినియోగిస్తున్నారు. ఇక్కడ పాలిషింగ్ పూర్తయిన తర్వాత కంటైనర్లలో చెన్నై పోర్టుకు తరలించి అక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. యుద్ధం కారణంగా రవాణా ఛార్జీలు భారీగా పెరిగిపోయాయి. ఫలితంగా ఓడలు కదిలే పరిస్థితి కనిపించటం లేదు. విదేశాల్లోని వ్యాపారులూ ప్రస్తుతానికి నాపరాయిని

మిగతా 3లో..



## పశ్చిమాసియా

# ఉద్రిక్తత

### సీఎంలతో ప్రధాని మోదీ చర్చలు

**టీ మీడియా, మార్చి 27, ఢిల్లీ బ్యూరో** : పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం ఐదో వారంలోకి ప్రవేశించిన నేపథ్యంలో దేశంలో ఇంధన, నిత్యావసర వస్తువుల సరఫరాకు ఆటంకం లేకుండా చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాల సీఎంలతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితి మధ్య దేశీయ ఇంధన భద్రతను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. నిత్యావసర వస్తువుల సరఫరాకు విఘాతం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రజల అవసరాలను తీర్చడంలో టీమ్ ఇండియాగా కలిసికట్టుగా పోరాడాలని ప్రధాని మోదీ ఇప్పటికే సూచించారు.

**ఆ సూచనల ఆధారంగానే తదుపరి చర్యలు**

ఈ సంక్షోభం దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని ప్రధాని హెచ్చరించారు. ఈ క్రమంలో కొవిడ్-19 తరహాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రధాని మోదీ ఈ సమావేశంలో వివరించనున్నారు. సమష్టి కృషితో పనిచేసి ప్రస్తుతం నెలకొన్న సవాళ్లను అధిగమించేలా ప్రధాని దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సంక్షోభ సమయంలో ఆర్థిక వ్యవస్థను సుస్థిరంగా ఉంచేందుకు రాష్ట్రాలు ఇచ్చే సూచనల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని కేంద్రం తెలిపింది.ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌కు దూరంగా ఎన్నికలు జరిగే రాష్ట్రాల సీఎంలుఅయితే, తమిళనాడు, బంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఆయా రాష్ట్రాల సీఎంలకు బదులు

మిగతా 2లో..

# అయోధ్యలో వైభవంగా శ్రీరామ నవమి

- బాలరాముడికి 'సూర్యతిలకం
- శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ



**టీ మీడియా మార్చి 27, అయోధ్య:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. గత ఏడాది మాదిరిగానే, ఈసారి కూడా మధ్యాహ్నం 12 గంటలకు బాల రాముడి నుదుటిపై సూర్య కిరణాలు ప్రసరించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సూర్య తిలకాన్ని భక్తులు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయమంతా గుడి గంటల శబ్దాలతో మార్మోగింది. అర్చకులు బాలరాముడికి హారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ కూడా శ్రీరామ నవమి వేడుకల్లో వర్చువల్?గా పాల్గొన్నారు. అయోధ్యలో జరిగిన సూర్య తిలక్ కార్యక్రమాన్ని ఆయన వర్చువల్‌గా వీక్షించారు. ఇక, చైత్ర నవరాత్రుల ముగింపు సందర్భంగా జరుపుకునే ఈ రామ నవమి పర్వదినాన్ని దేశవ్యాప్తంగా భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత వచ్చిన మూడో శ్రీరామ నవమి ఇది. దీంతో భక్తులు పెద్ద ఎత్తున రామున్ని దర్శించుకోవడానికి అయోధ్యకు చేరుకున్నారు.

### సూర్య తిలకం కోసం అత్యాధునిక సాంకేతికత

అయోధ్యలో ప్రతి ఏటా జరిగే సూర్య తిలకం కార్యక్రమాన్ని భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకిస్తారు. ఇంతటి విశేషాన్ని సాధించేందుకు అత్యాధునిక సాంకేతికతను వినియోగించారు అధికారులు. ప్రతి ఏటా శ్రీరామ నవమి రోజున బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు పడేలా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయం మూడో అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం గడియారం పనిచేసే విధానాన్ని పోలి ఉండే గేర్ టీత్ మెకానిజాన్ని వినియోగించారు. సూర్య కాంతి కదలికను అనుసరించి కాంతి దిశను నియంత్రించేలా ఈ వ్యవస్థ రూపొందించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరంతో పాటు మరో నియంత్రణ పరికరాన్ని ఏర్పాటు చేశారు. ఈ పరికరం అద్దాన్ని 365 రోజుల పాటు స్వల్పంగా కదుపుతూ, తద్వారా ప్రతి సంవత్సరం రామనవమి రోజున కాంతి కచ్చితంగా నిర్ణీత స్థానానికి చేరేలా చేస్తుంది. అదేవిధంగా, ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతిని స్వీకరించే ప్రత్యేక పరికరాన్ని అమర్చారు. అక్కడినుంచి పైపుల ద్వారా కాంతి గర్భగుడిలోకి చేరేలా వ్యవస్థను రూపొందించారు. ఈ పైపుల్లో కుంభాకార, పుటాకార కటకాలను అమర్చి కాంతిని సరైన దిశలో కేంద్రీకరించేలా చేశారు. ఫలితంగా, సూర్యకిరణాలు బాలరాముడి నుదుటిపై తిలకం వలే ప్రకాశిస్తుంది.

### అయోధ్యలో భక్తుల సందడి

శ్రీరామ నవమి సందర్భంగా అయోధ్యలో దేశ విదేశాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో అధికారులు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని అధికారులు పేర్కొన్నారు. డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల సహాయంతో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని లఖ్?నవూ జోన్ అదనపు డీజీపీ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

## కాలనీలో చెత్తాచెదారంతో...

# ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ముక్కు మూసుకుని వెళ్తున్న బాటసారులు





**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పట్టణ ప్రజానీకం ఇక్కట్లు తీవ్రమవుతున్నాయి. రోడ్ల పక్కనే చెత్తాచెదారం డంప్ చేస్తుండడంతో అక్కడ మినీ డంపింగ్ సెంటర్లుగా దర్శనమిస్తున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి ఎమ్మెల్యే కాలనీ నంది హిల్స్ లో మిల్లు దగ్గర రోడ్డు పక్కనే చెత్తాచెదారం గుట్టలుగా పేరుకుపోవడంతో ఆ ప్రాంతం అంతా దుర్గంధం వ్యాపించింది. పాదాచారులు, వాహనదారులు ఆవైపు వెళ్లడానికి కూడా ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఇళ్లమధ్య డంపింగ్ యార్డ్ ను తలపించేలా చెత్త నిల్వలు పేరుకుపోయినప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కాలనీలోని చెత్త అంతా ఒక ఇంటి ముందు పడేయడంతో ఆ ప్రాంతం అంత దుర్వాసన వెదజల్లుతుండంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేయడం వల్ల పర్యావరణం, ప్రజారోగ్యం తీవ్రంగా దెబ్బతింటున్నాయి. రోడ్లు, డ్రైనేజీలలో చెత్త వల్ల దోమలు, వ్యాధులు ప్రబలు తున్నాయి. మున్సిపాలిటీలు బహిరంగంగా చెత్త వేసేవారికి ?1000 జరిమానా మున్సిపల్ అధికారులు ఎక్కడ కూడా విధించడం లేదు. ప్రజలు డోర్-టు-డోర్ సేకరించే ఆటోలకే చెత్తను అందించడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చు. కానీ కొందరు మున్సిపాలిటీ ఆటోలకు డబ్బులు ఇవ్వలేక బహిరంగ ప్రదేశంలో చెత్తను వేస్తున్నారు. చెత్త కారణంగా దుర్వాసన, వ్యాధులు వ్యాపించడం జరుగుతుంది. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలి. స్వచ్ఛ ఆటోలకు చెత్త ఇవ్వడం, ఇంటి వద్దే చెత్తను వేరు చేయడం (పొడి, తడి) ముఖ్యం. కాలువల్లో, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా అధికారుల నిఘా పెంచాలి

# కరీంనగర్ ఆర్బీఎల్ బ్రాంచ్‌లో మ్యూల్ ఖాతాలు

- చేతులు మారిన రూ.137 కోట్లు

**టీ మీడియా మార్చి 27, కరీంనగర్ :** ఆర్బీఎల్ బ్యాంకులో భారీ కుంభకోణం వెలుగుచూసింది. నకిలీ బ్యాంకు అకౌంట్లు తెరిచి మ్యూల్ ఖాతాల ద్వారా డబ్బులు మళ్లించినట్లుగా పోలీసులు గుర్తించారు. సైబర్ క్రైమ్, హవాలా జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు 13 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఆర్బీఎల్ బ్రాంచ్ మేనేజర్ సహా పలువురు ఉద్యోగులు ఉన్నారు.

### 13 మంది నిందితులు అరెస్టు

మొత్తం 7 మ్యూల్ ఖాతాల ద్వారా రూ.137 కోట్ల లావాదేవీలు జరిపినట్లు దర్యాప్తులో తేలింది. చైనా వ్యక్తులతో కలిసి బండారి సాయిరామ్ అనే వ్యక్తి మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు. ప్రతి లావాదేవీపై సాయిరామ్ 2 శాతం కమీషన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తం 8 కేసుల్లో 13 మంది నిందితులు అరెస్టు చేశామని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసులో డిప్లొమా, డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు కూడా నిందితులుగా ఉన్నారని వెల్లడించారు. అమాయకులను, చదువుకున్నవాళ్లనూ, నిరక్షరాస్యులను వాడుకుని ఈ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మధ్యవర్తులు డబ్బుల ఆశతో కొందరు వ్యక్తులను ఖాతాలు ఇవ్వటానికి



ప్రోత్సహించారని పేర్కొన్నారు. ఇద్దరు ఆర్?బీఎల్? బ్యాంకు ఉద్యోగుల పైనా విచారణ చేపట్టామన్నారు. సైబర్ నేరాల బారిన పడిన వెంటనే 1930కి సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు.

### సైబర్ మోసగాళ్ల చేతిలో పావులుగా సామాన్యులు

ఇటీవల కాలంలో సైబర్ మాయగాళ్లు రెచ్చిపోతున్నారు. తాము చేసే నేరాల కోసం అమాయకులను పావులుగా వాడుకుంటున్నారు. తాము బెట్టింగ్, మత్తుపదార్థాల రవాణా, చోరీ ఇలా పలుమార్గాల ద్వారా సంపాదించిన సొమ్మును పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు మ్యూల్ అకౌంట్లకు బదిలీ చేస్తున్నారు. ఆ ఖాతాల ద్వారా ఇతర అకౌంట్లలోకి ట్రాన్స్‌ఫర్ చేయడం వల్ల అమాయకులు బలవుతున్నారు. ఇలాంటి మోసాలకు పాల్పడేందుకు వారు కొంతమంది బ్యాంకు సిబ్బంది కూడా సహకరిస్తున్నట్లుగా పోలీసుల విచారణలో తేలుతోంది. కొంతమంది కమీషన్లకు కక్కుర్తి పడి సైబర్ మాయగాళ్లతో చేతులు కలుపుతున్నారు. తీరా చివరకు ఆర్థిక నేరాల్లో చిక్కుకుని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

### కమీషన్ కోసం ఆశపడితే చిక్కులే

కమీషన్ డబ్బులు వస్తాయని ఆశపడి కొంతమంది పాన్, ఆధార్ కార్డులు ఆర్థిక నేరగాళ్లకు సమర్పిస్తున్నారు. వీటిని సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేస్తూ తమ స్వలాభానికి వాడుకుంటున్నారు. ఇటీవలే కొంతమంది యువకుల ఖాతాలకు సైబర్ నేరగాళ్లు నగదు పంపించడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఖాతా దారులు డిజిటల్ చెల్లింపుల సమయంలో చాలా జాగ్రత్తంగా వ్యవహరించాలని పోలీసులు సూచిస్తున్నారు. అపరిచిత వ్యక్తుల అకౌంట్ల నుంచి లావాదేవీలు జరిపితే కేసుల్లో చిక్కుకునే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



## వైభవంగా సీతారాముల కళ్యాణం

**టీ మీడియా మార్చి 27, టేక్మాల్ ప్రతినిధి:** మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని ధనురా గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమాన్ మందిరంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య భక్తులు స్వామివారి ఉత్సవాల్లో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అట్టహాసంగా సీతారాముల కళ్యాణోత్సవంప్రధాన ఘట్టమైన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య సీతమ్మ వారికి రామయ్య వారు జీలకర్ర బెల్లం పెట్టి, మాంగల్య ధారణ చేసే ఘట్టాన్ని భక్తులు తన్మయత్వంతో వీక్షించారు. లోక కళ్యాణం కోసం జరిగిన ఈ అద్భుత ఘట్టాన్ని చూసేందుకు గ్రామస్థులంతా తరలివచ్చారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. అన్నదాన కార్యక్రమం విస్తరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో దన్నూర గ్రామ సర్పంచ్ లలిత శ్రీనివాస్ రెడ్డి, జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీసీతారామచంద్ర మూర్తి కళ్యాణ మహోత్సవం

**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** శ్రీరామాంజనేయ స్వామి గుడి



తిరుమల కాలనీ శ్రీ సీతారామచంద్ర మూర్తి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సీతారాముల వారి కళ్యాణ కమిటీ నిర్వాహకులు నందిమల్ల చంద్రమౌళి,కనకం మహేష్, 7వ వార్డ్ కౌన్సిలర్ కదిరే రాములు, నారాయణ దాసు శ్రీను, సానే వెంకటస్వామి , గోకం బాలరాజు, గోకం రాముడు, గోకం భాస్కర్ , గోకం బాలరాజు,బోలమోని,రమేష్, ఫోటోగ్రాఫర్ ఆంజనేయులు, గోకం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అక్షర స్కూల్ గుర్తింపు వెంటనే రద్దు చేయాలి

**గట్టు యాదవ్ బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**



**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** అక్షర స్కూల్‌లో మైనార్టీ విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ ఘటనను పాఠశాల యాజమాన్యం దాచిపెట్టడానికి ప్రయత్నించిందని ఆయన ఆరోపించారు. శుక్రవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో గట్టు యాదవ్‌తో పాటు పుట్ట ఆంజనేయులు, పలుస రమేష్ గౌడ్, షేక్ జహంగీర్, హేమంత్ ముదిరాజ్ మాట్లాడారు. ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ, అక్రమ కేసుల నుంచి బీఆర్ఎస్ నాయకులకు ఊరట లభించడం పోలీస్ అధికారులకు చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఎమ్మెల్యేకు అనుకూలంగా పోలీసులు వ్యవహరించడం వల్ల ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం దెబ్బతింటోందని వ్యాఖ్యానించారు. సంఘటనలో బాధిత కుటుంబానికి మద్దతుగా నిలవాల్సిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే, మైనార్టీ సమాజానికి ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పలుస రమేష్ గౌడ్, షేక్ జహంగీర్, హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని అక్షర స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని, నమోదు చేసిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. మైనార్టీ ఓట్లతో గెలిచి, మైనార్టీ విద్యార్థినిపై జరిగిన ఘటనలో యాజమాన్యాన్ని కాపాడడం తగదని వారు విమర్శించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మదన్, జోహెబ్ హుస్సేన్, సమద్, ఇమ్రాన్, అస్లాం, జెమిల్, అలాగే సీపీఎం నాయకులు పరమేశ్వర చారి, డి. కురుమయ్య బాలస్వామి పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**-డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** గోపాల్ పేట్ మండల కేంద్రంలో కోదండ రామాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకలను కోదండ రామాలయ ఉత్సవ కమిటీ కల్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు. ఇలాంటి వేడుకల్లో స్వామివారి ఆశీస్సులు పొందడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ధర్మానికి ప్రతీక సత్యానికి ప్రతిరూపం మనిషిగా ఎలా జీవించాలో చూపించిన ఆదర్శమూర్తి శ్రీరామస్వామి . శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముని దయతో నియోజకవర్గ ప్రజలు ఆనందం, ఆరోగ్యం ఐశ్వర్యం తో చల్లగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, ఎత్తం చరణ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ, పాండు రావు, విజయ భాస్కర్ రెడ్డి, మణిగిల్ల బాల్ రాజు, సిరివాటిసురేష్ పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో డి కిరణ్ కుమార్ రెండోసారి ఘనవిజయం సాధించిన సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కిరణ్ కుమార్ ని శాలువాతో సన్మానించారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరించి, న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలని చిన్నారెడ్డి సూచించారు.

## పశువుల కంటే హీనంగా...

# పెచ్చరిల్లుతున్న నేరప్రవృతి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** అక్షర స్కూల్ లో మైనార్టీ విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి మొత్తం సమాజానికి తలవంపు చర్యగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభివర్ణించారు. అత్యంత హేయమైన సంఘటనను యాజమాన్యం పోలీసులకు తెలియజేయకుండా దాచిపెట్టడం నేరం గౌరవ నిరంజన్ రెడ్డి అన్నారు. బాధితులకు అండగా నిలవాల్సిన పోలీస్ అధికారులు భావోద్వేగంతో నిరసన తెలిపినవారిపై ప్రశ్నించడానికి వెళ్ళిన బి.ఆర్.ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించిన నిరంజన్ రెడ్డి భేషరతుగా అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో జరుగుతున్న అసహజ సంఘటనలు మనసును కలచివేస్తున్నాయి.

### నేర ప్రవృతి పశువుల కంటే హీనంగా పెచ్చరిల్లుతున్నది

నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పశువులైన కనీసం తమ ఈడు జోడు చూసుకొంటున్నాయని అంతకంటే అత్యంతహీనంగా సమాజములో లైంగిక దాడుల ప్రవృత్తి పెరిగిపోతుందని అన్నారు. బాల్యం నుంచే వ్యక్తి పెరుగుదలలో సరియిన వికాసం,చైతన్యం,లింగగౌరవం పెంపొందించకపోవడం వ్యవస్థలో పెద్దలోటు అని అభిప్రాయపడ్డారు. కొందరు సమగ్రత లోపించి మహిళల వస్త్రాధరణ,వేషాధారణ లైంగిక దాడులకు కారణం అంటూ తమ అపరిపక్వత్తను చాటుకుంటారు. మరీ చిన్నారి బాలికల మీద లైంగిక దాడులకు ఏ వస్త్రాధరణ, వేషాధారణ కారణం? పెంపకం, పరిసరాల ప్రభావం,కుటుంబాలు వాటి పాత్రను సమర్థవంతంగా పోషించడం ముఖ్యం అని భావించాలని నిరంజన్ రెడ్డి అన్నారు.

## లక్కీడ్రా పేరుతో మోసం

- ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు



**టి మీడియా, మార్చి 27, వెల్గటూర్:** అమాయక ప్రజల ఆశలను పెట్టుబడిగా మార్చుకుని లక్కీ డ్రా పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు కేటుగాళ్లపై వెల్గటూర్ పోలీసులు చర్యలు తీసుకున్నారు. 'మా అవసరం -- మీ అదృష్టం' అనే నినాదంతో మోసపూరిత దందా నిర్వహిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ధర్మపురి సీఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలానికి చెందిన కట్ట రమేష్, కళ్లెం నరేందర్ అనే వ్యక్తులు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా లక్కీ డ్రా వ్యాపారం ప్రారంభించినట్లు తెలిపారు. డ్రాలో గెలిచిన వారికి భారీ బహుమతులు ఇస్తామని నమ్మబలికి, ఒక్కో కూపన్ ధరను రూ. 1,116గా నిర్ణయించి అమాయక ప్రజల నుంచి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసినట్లు వెల్లడించారు. ఈ విషయంపై పక్కా సమాచారం అందుకున్న సీసీఎస్ సీఐ ఎం. శ్రీనివాస్, వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్‌లతో కలిసి పోలీసులు దాడులు నిర్వహించి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇలాంటి మోసపూరిత లక్కీ డ్రాలు నిర్వహించి ప్రజల సొమ్మునుదోచుకుంటే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా ఇలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రామ్ నర్సింహారెడ్డి, సీసీఎస్ సీఐ ఎం. శ్రీనివాస్, ఎస్సై ఉదయ్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తత

### సీఎంలతో ప్రధాని మోదీ చర్చలు

సీఎస్‌లు సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఉద్రిక్తతల ప్రారంభమైన తర్వాత ముఖ్యమంత్రులతో సమావేశం కావడం ఇదే తొలిసారి. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్?, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్?, జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్?వీందర్? సింగ్ సుఖు సహా పలువురు ముఖ్యమంత్రు, సీఎస్?లు పాల్గొన్నారు. రాజ్‌నాథ్ నేతృత్వంలో కేంద్రం అనధికారిక మంత్రుల బృందం ఏర్పాటు మరోవైపు పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అనధికారిక మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కీలక బృందంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, హర్దీప్ సింగ్ పురి సభ్యులుగా ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దేశీయంగా తలెత్తే ఇబ్బందులను ఎదుర్కోవడమే లక్ష్యంగా ఏర్పాటు ఇరాన్ యుద్ధం ఇప్పట్లో ముగిసే సూచనలు కనిపించడం లేదు. ఫలితంగా అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ ధరలు పెరగడమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పౌరుల జీవితాలపై పడుతున్న ప్రతికూల ప్రభావాలను పర్యవేక్షించేందుకు, తగిన చర్యలు తీసుకునేందుకు ఈ ప్రత్యేక మంత్రుల బృందం పనిచేయనుంది. పశ్చిమ ఆసియా సంక్షోభం వల్ల తలెత్తే పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించి, దేశీయంగా తలెత్తే ఇబ్బందులను ఎదుర్కోవడమే ఈ మంత్రుల బృందం ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## రాములవారి కళ్యాణంలో చైర్మన్ దంపతులు

**టీ మీడియా ,మార్చి 27 ,పెబ్బేరు :** శుక్రవారం పట్టణంలోని వీరంపేట ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి లోకకళ్యాణం కోసం జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తన ధర్మపత్నితో కలిసి పాల్గొని స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించారు అనంతరం మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ ఆ రామచంద్రుని ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ అన్న దాన కార్యక్రమం నిర్వహించారు మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు ప్రజలు ఈ వేడుకలో పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX

Spot Speed NEWS
T MEDIA టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

# ఆకివీడులో ఉద్రిక్తత

## - రఘురామను అడ్డుకున్న దళిత సంఘాలు



**టీ మీడియా, మార్చి 27, పశ్చిమగోదావరి :** శ్రీరామనవమి పండుగ రోజున డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు చేదు అనుభవం ఎదురయింది. శ్రీరామనవమి సందర్భంగా పూజలు చేసేందుకు వచ్చిన రఘురామను స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితిని గ్రహించిన పోలీసులు ముందుగానే అక్కడకు చేరుకొని స్థానిక యువకులను నిలువరించి పూజల అనంతరం రఘురామను అక్కడి నుంచి క్షేమంగా పంపించారు. వివరాల్లోకి వెళ్తే పశ్చిమగోదావరి జిల్లాలోని ఆకివీడు మండలం ఆకివీడులో ఉద్రిక్తత నెలకొంది. ఆకివీడు పెద్దపేటలో శిథిలావస్థకు చేరిన రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా పూజలు నిర్వహించేందుకు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు రావడంతో స్థానిక దళిత సంఘాలు ఆందోళనకు దిగాయి. శిథిలమైన ఆలయం స్థానంలో కొత్త ఆలయం నిర్మిస్తానని గతంలో రఘురామ ప్రకటించడంతో అప్పటి నుంచి ఇక్కడ దళితులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. గుడి స్థానంలో గుంతెనమ్మ ఆలయం నిర్మించాలని దళితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించేందుకు రఘురామ రావడంతో ఒక్కసారిగా దళిత సంఘాలు నిరసనకు దిగారు. ఆయన కాన్వాయ్?కి అడ్డుగా రోడ్డు మీద బటాయించారు. అయినా పోలీసుల సహకారంతో రఘురామ ఆలయానికి వెళ్లి పూజలు చేసి బయటకు వచ్చే సమయంలో పలువురు యువకులు దాడులకు సైతం పాల్పడ్డారు. ఈ దాడిలో పలువురు యువకులకు గాయాలు అయ్యాయి. పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించి ఆందోళనకారుల మధ్య నుంచి రఘురామను అక్కడి నుంచి బయటకు తీసుకొచ్చారు. ఆయన వెళ్లిన తర్వాత కూడా దళిత సంఘాలు పెద్ద ఎత్తున అతనికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన కొనసాగించారు.

### దాడిని ఖండించిన పవన్ కల్యాణ్

అత్యంత పవిత్రంగా జరుపుకొనే శ్రీరామనవమి రోజున ఆకివీడులో రామాలయానికి పూజలో పాల్గొనేందుకు వెళ్లిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఆయన అనుచరులు, జనసేన నాయకులపై కొంతమంది వ్యక్తులు ఆయుధాలతో దాడి చేయడాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. పండుగ రోజు ఆలయం దగ్గర ఈ దాడి జరగడం వెనుక కుట్ర కోణం ఉన్నట్లుగా అనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించి దాడి వెనుక ఎవరున్నారో విచారణ జరిపి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖను కోరారు. ఈ దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని పవన్ ఆకాంక్షించారు.

### వారిని కఠినంగా శిక్షించాలి

హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపే శ్రీరామనవమి ఉత్సవాల్లో కొందరు దుండగులు అత్యంత పాశవికంగా దాడి చేయడాన్ని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ తీవ్రంగా ఖండించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పెదపేటలోని రామాలయానికి రామ భక్తులతో రామకృష్ణరాజు దర్శనానికి వెళ్లిన సందర్భంగా కొంతమంది దుండగులు ఉద్దేశ్యపూర్వకంగానే కూటమి నేతలు, కార్యకర్తలుపై దాడి చేయడాన్ని ప్రభుత్వం సీరియస్?గా తీసుకోవాలని మాధవ్ డిమాండ్ చేశారు. ఈ దాడికి పాల్పడ్డవారిని, వీరికీ సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సీరియస్?గా దర్యాప్తు చేయాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దేవస్థానానికి విరాళం



**టీ మీడియా,మార్చి 27, పెబ్బేరు :** పెబ్బేరు పుర పట్టణంలో స్వయంభూగా వెలిసినటువంటి మిట్ట భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు నూతనంగా నిర్మాణం చేపడుతున్న నవగ్రహ మండపము దేవాలయ ప్రాంగణం విస్తరణ కామన్ హల్ నిర్మాణం కొరకు పెబ్బేరు పట్టణానికి చెందిన ఇటుకూరి బుచ్చయ్య కుమార్తె శిరీష అల్లుడు శ్రవణ్ కుమార్ కుమారుడు రాఘవ్ జన్మదినోత్సవం పురస్కరించుకొని ఇరవై వేల నూట పదహారు రూపాయలు మిట్ట భక్తాంజనేయ దేవాలయ కమిటీకి విరాళంగా అందచేయడం జరిగింది తమ కుమారుడి ప్రతి పుట్టినరోజున ఏదైనా దేవాలయంలో విరాళం అందించడం వారి అనవాయితీ అందుకే నేడు తమ కుమారుడి రాఘవ పుట్టినరోజు సందర్భంగా అందిస్తున్న ఈ విరాళమును ఆలయంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించవలసిందిగా కోరడం జరిగింది ఆలయ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని విరాళం అందించినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు మిట్ట భక్తాంజనేయ స్వామి వారి అనుగ్రహ ఆశీర్వాదాలు ఉండాలని మిట్ట భక్తాంజనేయా సేవ సమితి తరుపున స్వామి వారిని కోరుకుంటూ వారికి మిట్ట భక్తాంజనేయా సేవ సమితి తరుపున ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేషారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# విరాళాల్లో మళ్లీ... బీజేపీదే టాప్ ప్లేస్

2025 ఆర్థిక సంవత్సరంలో జాతీయ పార్టీలు ప్రకటించిన రూ. 20,000 కంటే ఎక్కువ విలువైన మొత్తం విరాళాల వివరాలతో కూడిన నివేదికను గురువారం విడుదల చేసింది. అన్ని జాతీయ పార్టీలకు కలిపి 11,343 విరాళాల ద్వారా రూ. 6,648.563 కోట్లు వచ్చాయి. ఇందులో ఒక్క బీజేపీ కే 5,522 విరాళాల ద్వారా రూ. 6,074.015 కోట్లు అందాయి. ఆ తర్వాతి స్థానంలో కాంగ్రెస్?కు 2,501 విరాళాల ద్వారా రూ. 517.394 కోట్లు దక్కాయి. అయితే, ఈ ఆర్థిక సంవత్సరంలో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ , కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా-మార్క్సిస్ట్ (జూ×-వీ), నేషనల్ పీపుల్స్ పార్టీ లకు కలిపి వచ్చిన మొత్తం విరాళాల కంటే దీజీూ ప్రకటించిన విరాళాలు పది రెట్ల కంటే ఎక్కువగా ఉన్నాయని ఆ నివేదిక పేర్కొంది. మరోవైపు, బహుజన్ సమాజ్ పార్టీ మాత్రం గత 19 ఏళ్లుగా అనుసరిస్తున్న విధానాన్ని మరోసారి కొనసాగించింది. ఈ సారి కూడా రూ. 20,000 కంటే ఎక్కువ విలువైన విరాళాలు ఏవీ తమకు అందలేదని ప్రకటించింది. మొత్తంగా 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25లో జాతీయ పార్టీలకు వచ్చిన విరాళాలు రూ. 4,104.285 కోట్లు మేర పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంలో రూ. 2,243.947 కోట్లుగా ఉన్న బీజేపీ విరాళాలు, ఈసారి ఏకంగా 171 శాతం మేర పెరిగాయి. అటు కాంగ్రెస్ పార్టీకి వచ్చిన విరాళాలు 84 శాతం మేర వృద్ధి చెందాయి. ఇవి 2023-24లో రూ. 281.48 కోట్లుగా ఉండగా, 2024-25లో రూ. 517.394 కోట్లు వచ్చాయి. ఇతర పార్టీల్లో ఎ ఎ పి రూ. 27.044 కోట్లు పొందింది. గతేడాదితో పోలిస్తే ఇది 244 శాతం పెరుగుదలని చెప్పింది. అలాగే చీూా రూ. 1.943 కోట్లు అందగా, ఇది 1,313 శాతం పెరుగుదల అని నివేదిక పేర్కొంది. ఇక మరోవైపు రాజకీయ నిధుల సేకరణలో కార్పొరేట్ విరాళాలే ఆధిపత్యం వహించాయని ఏడీఆర్ నివేదిక పేర్కొంది. మొత్తం 3,244 విరాళాల ద్వారా రూ. 6,128.787 కోట్లు సమకూరినట్లు తెలిపింది. ఇది మొత్తం విరాళాల్లో 92.18 శాతానికి సమానమని చెప్పింది. అటు వ్యక్తిగత దాతలు 7,900 విరాళాల ద్వారా రూ. 505.66 కోట్లు అందించారని, ఇది మొత్తం నిధుల్లో 7.61 శాతంగా ఉందని వివరించింది. 2,794 కార్పొరేట్ విరాళాల ద్వారా దీజీూ రూ. 5,717.167 కోట్లు పొందిందని చెప్పింది. ఇది ఇతర జాతీయ పార్టీలన్నీ కలిపి పొందిన మొత్తం విరాళాల కంటే (రూ. 411.62 కోట్లు) 13 రెట్ల కంటే ఎక్కువ. అలాగే, 2,627 మంది వ్యక్తిగత దాతల నుంచి ఆ పార్టీకి రూ. 345.94 కోట్లు లభించాయని పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ 112 కార్పొరేట్ విరాళాల ద్వారా రూ. 383.86 కోట్లు, మరోవైపు 2,357 మంది వ్యక్తిగత దాతల నుంచి రూ. 132.39 కోట్లు అందుకుంది. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ , దీజీూ, కాంగ్రెస్, ాూా పార్టీలకు కలిపి మొత్తం రూ. 2,413.465 కోట్లు విరాళంగా ఇచ్చినట్లు ఏడీఆర్ నివేదిక పేర్కొంది. ఇందులో రూ. 2,180.7119 కోట్లు దీజీూకి (35.90 శాతం), రూ. 216.335 కోట్లు కాంగ్రెస్‌కు (41.81 శాతం), రూ. 16.4178 కోట్లు ాూాకి (43.08 శాతం) అందాయి. ప్రోగ్రెసివ్? ఎలక్టోరల్ ట్రస్ట్ ,రెండు విరాళాల ద్వారా రూ. 834.97 కోట్లు, ఏబీ జనరల్? ఎక్టోరల్? ట్రస్ట్?16 విరాళాల ద్వారా రూ. 621 కోట్లు ఇచ్చింది. న్యూ డెమొక్రాటిక్ ఎలక్టోరల్? ట్రస్ట్? మొత్తం ఏడు విరాళాల ద్వారా రూ. 155 కోట్లను దీజీూ, కాంగ్రెస్ పార్టీలకు విరాళంగా అందించింది. 2024-25లో సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విరాళాల ద్వారా రూ. 100 కోట్లు, అలాగే రుంగ్తా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నాలుగు విరాళాల ద్వారా రూ. 95 కోట్లు బీజేపీకి విరాళంగా అందించాయని ఏడీఆర్ పేర్కొంది.

# నాపరాయి పరిశ్రమలపై యుద్ధం ప్రభావం

ఎగుమతులు ఆపాలని చెప్పారు. ఈ కారణంగా జిల్లా నుంచి నాపరాయి చెన్నై పోర్టుకు సరుకు వెళ్లకుండా ఆగిపోయింది. పెద్ద ఎత్తున స్టాక్ పాయింట్లలోనే పేరుకుపోయింది. ఒక్క బేతంచర్ల పట్టణంలోనే 100పాలిషింగ్ యూనిట్లలో కార్యకలాపాలు నిలిచిపోయాయి. అక్కడ పని చేసే 2 వేల మందికి పైగా కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది. నాపరాయి గనుల్లోనూ తవ్వకాలు నిలిపివేసిన పరిస్థితి. అక్కడ 3 వేల మందికి పనిలేదు. మొత్తంగా చూస్తే గనులు, పాలిషింగ్ యూనిట్లు, ట్రాక్టర్లు, దీనిపైనే ఆధారపడ్డ కంటైనర్లు, ఇలా వేలాది మంది కార్మికులకు కష్టకాలం వచ్చింది. నాపరాయి కార్మికులపై యుద్ధం ప్రభావం: నాపరాయి గనుల్లో, పాలిషింగ్ యూనిట్లలో పని చేయాలంటే ఎంతో నైపుణ్యం కావాలి. అందుకోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు పరిశ్రమలకు చెందిన వారే నైపుణ్యాలు నేర్పించారు. వసతి, భోజన సౌకర్యాలతో పాటు ప్రతి నెలా జీతాలు చెల్లిస్తున్నారు. చాలామంది ఏళ్లుగా ఈ పరిశ్రమలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. యుద్ధం వారందరీ జీవనంపై ప్రభావం చూపిస్తోంది. ఉద్యోగంతోపాటు గ్యాస్ కొరత ఉండటంతో వారంతా సొంత రాష్ట్రాలకు వెళ్తున్నారు. ఇప్పటికే 80% మంది కార్మికులు తమ ప్రాంతాలకు వెళ్లిపోయారు. విదేశాల్లో ఎక్కువ డిమాండ్: నాపరాయిని ఎక్కువగా ఒక చదరపు అడుగు విస్తీర్ణంలో ఉండేలా యంత్రాల సాయంతో కోస్తారు. ఫ్లోరింగ్‌కు ఎక్కువ సమయం పడుతుంది. ఖర్చు ఎక్కువే. ఒక్కసారి ఫ్లోరింగ్ పూర్తి చేసిన తర్వాత వందేళ్లపాటు చూసుకోవాల్సిన పనిలేదు. భవనం శిథిలమైనా ఫ్లోరింగ్ మాత్రం చెక్కు చెదరకుండా ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. నాపరాయి పరచిన ప్రదేశాలు చల్లగా కూడా ఉంటాయి. వీటి ప్రాధాన్యత తెలిసిన వాళ్లు మాత్రమే ప్రస్తుతం నాపరాయిని కొనుగోలు చేస్తున్నారు. భారత్‌లో కంటే విదేశాల్లో ఎక్కువ డిమాండ్ ఉంది. అక్కడి పరిస్థితులకు అనుగుణంగా నాపరాయి తీర్చిదిద్దేందుకు భారీగా పెట్టుబడులు పెట్టి పాలిషింగ్ యంత్రాలు కొనుగోలు చేశారు వ్యాపారులు. ఇప్పుడు వాటికి వడ్డీలు చెల్లించలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని పాలిషింగ్ యూనిట్ల యజమానులు కోరుతున్నారు. మొత్తంగా చూస్తే యుద్ధం ప్రభావం నాపరాయి పరిశ్రమపై భారీగానే ఉంది. కరోనా, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంతోనే పెద్దఎత్తున నష్టాలు చవిచూశారు. వీటికి తోడు పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం మరింత కుంగదీస్తోంది. యుద్ధం ఎప్పుడు ఆగిపోతుందో తెలియదు. ఎగుమతులు తిరిగి ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియదు. ఒకవేళ యుద్ధం ఆగినా అన్ని పరిస్థితులు చక్కబడటానికి నాలుగైదు నెలల సమయం పడుతుందని అంచనా. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించి పరిశ్రమలు మూతపడకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

- బాబాసాహెబ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి
- మాజీ సొసైటీ డైరెక్టర్ మద్దుల గోపాల్ రెడ్డి

**టి మీడియా,మార్చ 27, ఎండపల్లి:** మండల పరిధిలోని గోడిసెలపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సొసైటీ డైరెక్టర్ మద్దుల గోపాల్ రెడ్డి,గ్రామస్తులతో కలిసి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ రచనకు ముందే ఆయన ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో చదువుకుని 32 డిగ్రీల పట్టాలు పొందిన గొప్ప విద్యావేత్త అని గుర్తుచేశారు. అంబేద్కర్ చూపిన బాటలో నడిచి, భావి తరాలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. "దేశంలో అంటరానితనం, కుల వివక్షను రూపుమాపడానికి అంబేద్కర్ పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపారు. నేడు మనం కుల వివక్ష లేకుండా కలిసి ఉన్నామంటే అది ఆయన పుణ్యమే అని, భారతదేశం తొలి న్యాయశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అని అటువంటి మహనీయుడి విగ్రహాన్ని గ్రామంలో ప్రతిష్టించుకోవడం మనందరికీ గర్వకారణం" అని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కోరారు. భూమిపూజ అనంతరం, గోపాల్ రెడ్డి స్థానిక హనుమాన్ ఆలయం వద్ద జరుగుతున్న సీతారామ కల్యాణమహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమద్దుల గోపాల్ రెడ్డి,సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్, ఉప సర్పంచ్ గోపు భాగ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గజ్జెల రాజేష్, వార్డు సభ్యులు శ్రీకాంత్, హరీష్, లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాకేష్, దళిత నాయకులు గజ్జెల రాజయ్య,ఆల్క నారాయణ,గౌరి చిరంజీవి, సూరారం సర్పంచ్ కొమరమ్మ, కొండాపూర్ రామ్ రెడ్డి,ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు కుమారస్వామి, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు యువకులు హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏటా ముత్యాల తలంబ్రాలు సమర్పించే అనవాయితీ

**వాకిటి.శ్రీధర్, రమేష్ చంద్ర.**

**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** నిరంజన్ రెడ్డితో కలసి రామాలయంలో కళ్యాణోత్సవంలో పాల్గొన్న వాకిటి. శ్రీరామ నవమి హిందువులకు అత్యంత ప్రత్యేకమైన పండుగ అట్టి సీతారాముల కల్యాణం కోసం పలు ఆలయాలలో గత పన్నెండు ఏండ్లుగా ముత్యాల తలంబ్రాలు అనవాయితీగా సమర్పించి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కలకొండ. రమేష్ చంద్ర పలువురి మన్ననలు పొందుతున్నారు. పట్టణంలో రామాలయం కళ్యాణోత్సవంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలసి ముత్యాల తలంబ్రాలు అందించారు. ఈ సందర్భంగా వాకిటి. శ్రీధర్ మాట్లాడుతూ శ్రీరామ నవమి దేశ ప్రజలలో ఐక్యత, ధర్మబలం నింపాలని అదేవిధంగా ప్రతి పౌరుడు సుఖశాంతులోషాలతో ఉండేవిధంగా స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. వాకిటి. శ్రీధర్,కె. రమేష్ చంద్ర శుక్రవారం శ్రీ రామ నవమి సందర్భంగా పట్టణములో వెంకటేశ్వర దేవాలయం,రామాలయం,బాలాంజనేయ స్వామి ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, పీర్లగుట్ట, మర్రికుంట,టీచర్స్ కాలనీ,గ్రామాలు కంభాలపురం, జగత్ పల్లి,అచ్యుతాపురం,రాజానగరం, గోశాలలో ముత్యాల తలంబ్రాలు సమర్పించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఆహ్వానితులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి వాకిటి శ్రీధర్, కలకొండ.రమేష్ చంద్ర ను సన్మానించారు. కార్యక్రమంలో గురునాథం, నీలస్వామి,ఎర్ర శ్రీనివాస్, డా అరుణ్ యాదవ్,ఉంగ్లం తిరుమల్, పంపు శ్రీను, కిషోర్, బాలీశ్వరయ్య, విశ్వనాథం పాల్గొన్నారు.



# సీతారాములు దేశాన్నికి ఆదర్శం

**టీ మీడియా, మార్చి 27, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో పీర్లగుట్ట పాన్గల్ రోడ్ లో ఆరోవార్డులోని అబ్బయ్య ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కవిత, నందిమల్ల యాదయ్య, కిషోర్, ఏర్పుల మహేష్, గిరి, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణంలో రాముడి ప్రాముఖ్యత అత్యంత కీలకమైనది. రాముడు కేవలం ఒక పాత్ర కాదు, ఆ ఇతిహాసానికి ఆత్మ వంటివాడు. వాల్మీకి రామాయణంలో రాముడి పాత్ర యొక్క ప్రాముఖ్యత ధర్మానికి సజీవ రూపం. కష్టాల్లో ఉన్నప్పుడు కూడా సత్యం, ధర్మం తప్పకుండా ప్రవర్తించడం రాముడి ప్రధాన లక్షణం. ఆదర్శ పురుషుడు రాముడు ఆదర్శ కుమారుడిగా, ఆదర్శ సోదరుడిగా, ఆదర్శ భర్తగా ఆదర్శ రాజ్యాధినేతగా నిలిచాడు. ఆదర్శ పురుషుడు శ్రీరాముడు జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. 'రామరాజ్యం' అంటే ఆదర్శవంతమైన సుపరిపాలనకు సంకేతం.

రాముడు మనిషిగా జీవించి, ప్రేమాభిమానాలను ఎలా పంచాలో, కష్టాలను ఎలా ఎదుర్కోవాలో తన జీవితం ద్వారా చూపించాడు అన్నారు .శ్రీరామ నవమి సందర్భముగా రాముడి జీవితాన్ని మనందరం స్పూర్తిగా తిసుకోవాలి అన్నారు.

# ఒంటిమిట్టలో ఘనంగా ధ్వజారోహణం

- శ్రీరాముని దర్శనానికి బారులు తీరిన భక్తులు



**టీ మీడియా, మార్చి 27, కడప:** జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా ఏటా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి పదిన్నర గంటల వరకు టీటీడీ ఆగమ శాస్త్ర పండితుడు రాజేష్ కుమార్ బట్టర్ ఆధ్వర్యంలో స్వామివారికి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ధ్వజస్తంభానికి ధ్వజారోహణ కార్యక్రమాన్ని మంత్రోచ్చారణ మధ్య ఘనంగా నిర్వహించారు. గరుత్మంతుడి ప్రతిమతో కూడిన వస్త్ర ప్రతిమను ధ్వజస్తంభానికి అధిరోహించారు. బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్నికి సకల దేవతలందరూ తరలి రావాలని ఆహ్వానాన్ని గరుత్మంతుడు ద్వారా పంపించేటువంటి అపరూప ధ్వజారోహణ ఘట్టానికి వేద పండితులు నిర్వహించారు. రాజంపేట టీడీపీ ఇన్?ఛార్జీ చమర్తి జగన్మోహన్ రాజు దంపతులు ఆద్యంతం ధ్వజరోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు సతీసమేతంగా వేకువజామున దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అధికారులు స్వాగతం పలికారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణ మూలవరులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ క్రమంలో ఆలయ అధికారులు జగన్ మోహన్ రాజుకు శాలువా కప్పి సత్కరించారు. అర్చకులు వేదాశీర్వచనం చేశారు. అలానే పెద్ద ఎత్తున భక్తులు కూడా శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారామ లక్ష్మణుల విగ్రహాల మూలవిరాట్లను సందర్శించుకోవడానికి ఉదయం నుంచి భారీగా తరలి వచ్చారు. ఆలయ వద్ద టీటీడీ ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన ప్రసాదాలను భక్తులందరూ ఆస్వాదించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏప్రిల్ 1న జరిగే సీతారాముల కళ్యాణం ఉత్సవానికి సీఎం చంద్రబాబు దంపతులు హాజరవుతారని టీడీపీ ఇన్?ఛార్జీ జగన్ మోహన్ రాజు తెలిపారు. శాస్త్రోక్తంగా అంకురార్పణ: అదే విధంగా నిన్న(గురువారం) శ్రీ కోదండ రామస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఈనెల 26వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలను అంకురార్పణతో ఆరంభించారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్చకుల వేద మంత్రాల నడుమ అంకురార్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణుల ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చారు. విష్వక్సేన పూజ, కలశ ప్రతిష్ఠ, కలశపూజ, వాసుదేవ పుణ్యాహ వచనం, కంకణధారణ వంటి శాస్త్రోక్త కర్మలను నిర్వహించారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. టీటీడీ ఆగమశాస్త్ర పండితులు రాజేశ్ కుమార్ భట్టార్ సమక్షంలో అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఏప్రిల్ 1వ తేదీన ఒంటిమిట్టలోని శాశ్వత కల్యాణ వేదికలో లక్షమంది భక్తులు వీక్షించే విధంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది.

# నేపాల్ ప్రధానిగా బాలేంద్ర షా ప్రమాణ స్వీకారం

## శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ



**టీ మీడియా, మార్చి 27, ఢిల్లీ బ్యూరో:** నేపాల్ నూతన ప్రధానిగా బాలేంద్ర షా ప్రమాణస్వీకారం చేశారు. 35 ఏళ్ల బాలేంద్ర షా ఆ దేశ ప్రధానిగా పగ్గాలు చేపట్టిన అతిపిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. అధ్యక్ష భవనమైన శీతల్ నివాస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ బాలేంద్ర షాతో ప్రమాణ స్వీకారం చేయించారు. ర్యాప్ సంగీత కళాకారుడైన బాలేంద్ర షా 'బాలెన్'గా ప్రసిద్ధి చెందారు. తన సంగీతం ద్వారా నేపాల్‌లోని పరిస్థితులపై ప్రజల్లో అవగాహన పెంచి అనతి కాలంలోనే అత్యున్నత స్థాయికి ఎదిగారు. అవినీతి, సోషల్ మీడియా నిషేధానికి వ్యతిరేకంగా నేపాల్‌లో జెన్ జీ తిరుగుబాటు అనంతరం మొదటిసారిగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బాలేంద్ర షా నేతృత్వంలోని రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ అఖండ విజయం సాధించింది. బాలేంద్ర షాకు ముందు నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కార్కి పనిచేశారు.

### మోదీ అభినందనలు

కాగా, నూతన ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన బాలెన్?కు భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. "మీ నియామకం అనేది మీ నాయకత్వంపై నేపాల్ ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. మన రెండు దేశాల ప్రజల పరస్పర ప్రయోజనాల కోసం, భారత్?-నేపాల్ మైత్రిని, సహకారాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చడానికి, మీతో కలిసి పనిచేయడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను?" అని అన్నారు.

### ఎవరీ బాలేంద్ర షా?

బాలేంద్ర షా గతంలో సంగీత కారుడిగా, స్ట్రక్చరల్ ఇంజినీర్‌గా వ్యవహరించారు. సామాజిక అంశాలు, అవినీతి వ్యతిరేక ఉద్యమాలపై ఆయన పాటలు, గేయాలను ఆలపించేవారు. బాలేంద్ర 2022లోనే రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. నేపాల్ రాజధాని కాఠ్?మాండు మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అనూహ్యంగా ఆ ఎన్నికల్లో బాలేంద్ర గెలిచారు.

### జెన్ జీ ఉద్యమం ఎఫెక్ట్?

2025 సెప్టెంబర్ 4న నేపాల్ ప్రభుత్వం ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్ వంటి 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధించింది. దీంతో దేశ యువతలో ఆగ్రహం పెరిగింది. జెన్ జీ యువత నిరసనకు దిగారు. సెప్టెంబర్ 9 నాటికి ఈ నిరసనలు దేశవ్యాప్తంగా వ్యాపించాయి. నిరసనకారులు పార్లమెంట్, సుప్రీంకోర్టు, ప్రధాని కార్యాలయానికి నిప్పు పెట్టారు. దీంతో ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. 2025 సెప్టెంబర్ 10 నుంచి 13 వరకు దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. సైన్యం రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చింది. ఈ ఉద్యమంలో సుమారు 76 మంది మరణించారు. నేపాల్ చరిత్రలో అతిపెద్ద యువజన ఉద్యమంగా ఇది నిలిచిపోయింది.

### గెలిచారు ఇలా?

ఈ నేపథ్యంలో 2025 డిసెంబరు 28న రాష్ట్రీయ స్వతంత్ర పార్టీలో బాలేంద్ర షా చేరారు. 2026 మార్చి 5న ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ప్రచారం సమయంలోనే ప్రధాన మంత్రి అభ్యర్థిగా బాలేంద్ర పేరును పార్టీ ప్రకటించింది. ఈ ఎన్నికల్లో జెన్ జీ మద్దతుతో బాలెన్ నాయకత్వంలోని రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ఘనవిజయం సాధించింది. నాలుగుసార్లు నేపాల్ ప్రధానిగా వ్యవహరించిన కేపీ శర్మ ఓలిని ఝాపా-5 నియోజకవర్గంలో బాలెన్ భారీ మెజారిటీతో ఓడించి సంచలనం సృష్టించారు. దేశంలోని 275 ఎంపీ స్థానాలకుగానూ 182 సీట్లను కైవసం చేసుకుంది. నేపాల్ రాజ్యాంగం ప్రకారం, 275 ఎంపీ స్థానాలకుగానూ 165 సీట్లలో ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించారు. మిగతా 110 సీట్లలో నైష్పత్తిక ఓటింగ్ ప్రకారం అభ్యర్థులను ఎన్నుకున్నారు.

### ప్రధాన రాజకీయ పార్టీలకు షాక్?

ఈ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలైన నేపాలీ కాంగ్రెస్‌కు 38 సీట్లు, సీపీఎన్ - యూఎంఎల్‌కు 25, నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీకి 17, శ్రమ్ సంస్కృతి పార్టీకి 7, రాష్ట్రీయ ప్రజతంత్ర పార్టీకి 5 సీట్లే వచ్చాయి. కోర్టు కేసు వల్ల ఒక స్థానంలో ఎన్నికల ఫలితాన్ని పెండింగ్‌లో ఉంచారు.

# శోభయమానంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

**టీ మీడియా, మార్చ్ 27, రామకృష్ణాపూర్;** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కోదండ రామాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మందమర్రి జనరల్ మేనేజర్ శ్రీవాణి రాధాకృష్ణ దంపతులు పాల్గొన్నారు.



రాములవారి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు పనిబట్ల అంబప్రసాద్,వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, కనుల పండుగగా రాములవారి కళ్యాణాన్ని మేళ తాళాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పుర పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నానని అన్నారు. శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు, ఆలయ ప్రాంగణంలో శ్రీ కల్కి సేవా సంఘం వారు భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం భక్తులు శ్రీ కోదండ రాముడు,సీతమ్మ తల్లి కళ్యాణాన్ని కనుల పండుగగా చూసి దర్శించుకున్నారు. కళ్యాణం అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్స్ ,పట్టణ పలు రాజకీయ నాయకులందరూ తదితరులు పాల్గొన్నారు.




జర్నలిజం ఉచిత శిక్షణ
టీ మీడియా (తెలుగు మీడియా) డిజిటల్ ఆధ్వర్యంలో
జర్నలిజం వృత్తి శిక్షణ తరగతులు
వారం (07) రోజులు పాటు రోజుకు గంట
ఖమ్మంలో నిర్వహించబడును.
T MEDIA
కనీస విద్యార్హత ఇంటర్ :
ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటా
8919710365 కి వాట్సాప్ చేయగలరు.
నోట్ ఎటువంటి ఫోన్ చేయవద్దు,
శిక్షణ స్థలం, తేదీ తరువాత తెలియజేస్తాము.
ఇట్లు
టీ మీడియా కుటుంబం